
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం 5-7-2024
పేజీలు :8



## దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం

సమాజంలో బలహీనవర్గాల కోసం పోరాట చేయడమే ఆయనకి నిజమైన నివాళి

ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

2 లో



# కాంగ్రెస్లో కోల్డ్ వార్



## పొంగులేటి వర్సెస్ తుమ్మల,భట్టి





### ఆధిపత్యం కోసం అడ్డదారులు, తలనొప్పిగా మారిన గ్రామ రాజకీయాలు

### ఆధిపత్యం కోసం అధినేతలకు తప్పుడు ఫిర్యాదులు

### పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలపై సాధీలు

విలక్షణ రాజకీయాలకు నిలయం ఖమ్మం జిల్లా.అందుకే రాజకీయ చైతన్య కలిగిన జిల్లగా ఖమ్మం జిల్లా అని అభివర్ణిస్తుంటారు రాజకీయ మేధావులు.అందులోనూ తన 40 సంవత్సరాలకు పైగా ఉన్న రాజకీయ ప్రయాణంలో మచ్చలేని నాయకుడు అభివృద్ధి ప్రదాతగా ఆప్యాయంగా పిలుచుకునే తుమ్మల నాగేశ్వరరావు,అతి తక్కువ సమయంలో అత్యంత ప్రజాదరణ పొంది అందరి నోట అన్నగా పిలవబడే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,దిగజారిన నేటి రాజకీయ వ్యవస్థలో ఎప్పటికప్పుడు నూతన రాజకీయ ఎత్తుగడలతో తనదంటూ ప్రత్యేక సైలని ప్రదర్శిస్తూ రాజకీయ చతురత కలిగిన సీనియర్ కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క జిల్లా రాజకీయాలలో ప్రముఖులు.జిల్లాలో రాజకీయ హేమాహేమీలైన వీరందరూ గత అసెంబ్లీ ఎన్నికలలో ఒకే తాటి పైకి వచ్చి కలిసికట్టుగా పనిచేసి జిల్లాలో 9 సీట్లు కైవసం చేసుకోవడమే కాకుండా రాష్ట్ర రాజకీయాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి ప్రముఖ పాత్రను పోషించారు. అందుకే గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాకు మూడు మంత్రి పదవులు దక్కాయి.

మిగతా 2లో

వైరా, జులై 04 ( ప్రజా జ్యోతి):



మిగతా 5లో

## విప్లవ ఉత్తేజకర వాతావరణంలో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి

**ఖమ్మం టౌన్ జులై 4 ప్రజా జ్యోతి.** దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రెండు రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో ఈరోజు ఖమ్మంలో భారీ ప్రజా ప్రదర్శన జరిగింది. ప్రదర్శన అనంతరం భక్త రామదాసు కళాక్షేత్రంలో సదస్సు జరిగింది. ఈ సదస్సులో వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భారతదేశంలో భూమి సమస్యను గుర్తిస్తూ వ్యవసాయక విప్లవం ప్రాధాన్యతను అజెండా మీదకి తెస్తూ

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలి- జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్






**ఖమ్మం ప్రతినిధి జులై 4 ప్రజా జ్యోతి :** వర్షాలతో ఆస్తి, ప్రాణ నష్టం, సీజనల్ వ్యాధుల నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపిఓ లతో కలెక్టర్ సమీక్ష నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు, ప్రమాదకర నీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల, మునిసి పాలిటీ స్థాయిలో వారి వారి పరిధిలో ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి, వాటిని సరిదిద్దాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇండ్లల్లో ఉన్న వారిని ముందురోజు సురక్షిత ప్రాంతానికి చేర్చాలని, ఇందుకు ప్రతి గ్రామంలో ఒక భవనాన్ని గుర్తించి సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతి మురికికాల్వను ప్రారంభం నుండి తుది వరకు పరిశీలించి, పద్ద వర్షం బయటకు వెళ్తుందా చూడాలని, ప్రతి మురికికాల్వకు డిసిల్టింగ్ చేసి, ఎక్కడా నీరు ఆగకుండా వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విపత్తు సంభవిస్తే, ప్రతి వార్డు, గ్రామ స్థాయిలో ఒక బాధ్యత గల అధికారిని కేటాయించి, ఆ అధికారి ఫోన్ నెంబర్ ఆ గ్రామంలో విస్తృత ప్రచారం కల్పించాలని, అధికారులు ఇట్టి విషయమై పర్యవేక్షణ చేయాలని అన్నారు. సమస్యలు వచ్చినప్పుడు మందుల రవాణాకు ఇబ్బందులు కలుగు తాయని, ఇట్టివి జరగకుండా ముందస్తుగా ప్రతి వార్డు, గ్రామ పంచాయతీలో ఒక భవనాన్ని గుర్తించి మందులు స్టాక్ లో ఉంచాలన్నారు. నీటి నిల్వలు ఉండదంతో దోమలు, అపరిశుభ్రత దృష్ట్యా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం లేకుండా, ప్రతి డ్రెయిన్ ను శుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ ని తొలగించడం, బ్లీచింగ్, ఫాగింగ్ చేయడం చేయాలన్నారు. ఫీవర్ సర్వే చేయాలని, వైద్య శిబిరాల నిర్వహణ చేయాలని ఆయన తెలిపారు. పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణ పై వాట్సాప్ సందేశాలు గ్రూపుల్లో పోస్ట్ చేయాలన్నారు. డ్రైడే ను పకడ్బందీగా చేపట్టాలని, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు పక్కాగా చేయాలని ఆయన అన్నారు. గ్రామాల్లో విఓ లతో సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలపై అవగాహన కల్పించాలని, ఇట్టి సమావేశాల్లో వైద్యాధికారులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సురక్షిత త్రాగునీరు అందేలా చూడాలని, ఓహెచ్ఎస్ఆర్ ట్యా%ఖీ%కుల క్లినింగ్, క్లోరినేషన్ క్రమం తప్పకుండా చేపట్టాలని, మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీల నియంత్రణ వెంట వెంటనే చేపట్టాలని ఆయన తెలిపారు. నిల్వ నీటిలో దోమలు అభివృద్ధి చెందుతాయని, వీటిని అరికట్టుటకు ఆయిల్ బాల్స్ సిద్ధం చేసుకోవాలని, దోమల వ్యాప్తి చెందకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ సర్వే ఈ నెల 10 లోగా పూర్తిచేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు సమన్వయంతో అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, డిపిఓ హరికిషన్, ఉప జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. సైదులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్లో కోల్డ్ వార్

(మొదటి పేజీ తరువాయి)

అయినా వీరంతా ఒకే మాట మీద ఉండి,ఒకే బాటగా ముందుకు వెళ్తూ తోటి శాసనసభ్యులకు కూడా ప్రాధాన్యతను కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇక్కడ వరకు అంతా బాగానే ఉంది.కానీ గ్రామస్థాయిలో మాత్రం రాజకీయం ఇందుకు భిన్నంగా నడుస్తుంది. ఎవరికివారు తమ రాజకీయ ఆధిపత్యం నిలబెట్టుకోవడం కోసం దిగజారుడు రాజకీయాలు చేస్తూ తమ అధినేతలకు తప్పుడు సమాచారాలు అందిస్తూ సామాన్యులపై తమ ప్రతాపం చూపిస్తూ పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారు అనేది జగమెరిగిన సత్యం. ముఖ్యంగా సత్తుపల్లి నియోజకవర్గంలో ఇద్దర మంత్రుల స్థానిక నియోజకవర్గం అయినప్పటికి సత్తుపల్లి నియోజకవర్గం లో కొందరు నాయకులు గ్రామ ప్రజలను ఇబ్బంది పెట్టే పనులు కొనసాగిస్తూ, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను అణిచివేసే విధంగా ప్రాణాలిక రూపొందిస్తూ కక్ష్య పూరిత చర్యలు చేపడుతున్నారు. గ్రామ సర్పంచ్ ఎన్నికలు రాబోతుండగా ప్రత్యర్థి పార్టీ అయినా బి అర్ ఎస్ నాయకులు, కార్యకర్తల కెళ్ళి కొమ్ము కాసి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన నాయకులను, కార్యకర్తలను పక్కన పెట్టి ప్రజల శ్రేయస్సును దెబ్బతీసే విధంగా చాటు మాటు కార్యక్రమాలు కొనసాగు తున్నాయని గుసగుసలు వినబడుతున్నాయి. మంచి పనులు చేయటం మానేసి ఆధిపత్యం కోసం పోరు బాటలు కొనసాగుతున్నాయి.జిల్లాలో కొన్ని నియోజకవర్గాలలో 'పొంగులేటి వర్సెస్ తుమ్మల'వర్గీయులు మధ్య కోల్డ్ వార్ నడుస్తుండగా, మధిర ప్రాంతంలో పొంగులేటి వర్సెస్ భట్టి వర్గీల మధ్య చాప కింద నీరులా అగ్గిరాజుకుంటుంది.అది ఏ స్థాయిలో ఉంది అంటే తమదే ఆధిపత్యం అని చూపించుకోవడం కోసం కొంతమంది నాయకులు ప్రత్యర్థి పార్టీ నేతలతో సైతం చేతులు కలిపి ,కష్టపడ్డ సొంత పార్టీ కార్యకర్తలపైనే తమ అభిమాన నేతలకు తప్పుడు సమాచారం అందించి,అక్రమ కేసులు నమోదు చేయించే వరకు దిగజారు తున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇది ఇలాగనే కొనసాగితే కెసిఆర్ మాటలను నిజం చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ చేష్టలతో అతికొద్ది కాలంలోనే వ్యతిరేకతను కూడగట్టుకుని పార్టీ ప్రతిష్టను దిగజారుస్తారని కాంగ్రెస్ పార్టీ అభిమానులు అంటున్నారు.ఇకనైనా జిల్లాలోని అధినాయకులు తమ ఆధిపత్యాల కోసం మందిని వెంటబెట్టుకుని వచ్చి ఇచ్చే ఫిర్యాదులపై విచారణ లేకుండా వెంటనే స్పందించి చర్యలు తీసుకోకుండా,వాస్తవ అవస్తవాలను క్షుణ్ణంగా పరిశీలించి,విచారణ చేయించి నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కాంగ్రెస్ అభిమానులు కోరుతున్నారు.

# ఓటు ఎంత ? షార్ట్ ఫిలిం షూటింగ్ ప్రారంభం

**మధిర జూలై 4 ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని ఖాజీపురం గ్రామానికి చెందిన యువదర్శకుడు ఎ.ఆర్.సమీర్ తానే హీరోగా నటిస్తూ రూపొందిస్తున్న సందేశాత్మక షార్ట్ ఫిలిం ఓటు ఎంత షూటింగ్ గురువారం మధిరలో ప్రారంభమైనది. మండల పరిధిలోని ఆత్కూరు పరిసర ప్రాంతాలలో మరి లొకేషన్లలో ఈ షూటింగ్ జరిగింది. షూటింగ్ లో మధిరకి చెందిన కపిలవాయి వేంకట సుబ్రమణ్య శ్రీధర్ శాస్త్రీ, చలపతిరావు, గోనెపీడు అంజి, మాముునూరు గ్రామానికి చెందిన వై.అనంత్ రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ చిత్రం త్వరలోనే సమీర్ టాకీస్ యుట్యూబ్ ఛానెల్ లో విడుదల కానున్నది అని అన్నారు ఈ సందర్భంగా మధిర ప్రాంత ప్రజలు తమ షార్ట్ ఫిలింస్ ను ఏ ఆర్ సమీర్ టాకీస్ యుట్యూబ్ ఛానెల్లో తప్పక చూసి లైక్ షేర్ సబ్స్క్రయిబ్ చేసి మధిర ప్రాంత కళాకారులను ప్రోత్సహించవల్సిందిగా ఎ.ఆర్.సమీర్ కోరారు.



# దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం

**ఖమ్మం ప్రతినిధి జులై 4 ప్రజా జ్యోతి :** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం కావాలని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా అమరుల త్యాగాలను మాజీ ఎంపీ నామ స్మరించుకున్నారు. కొమరయ్య పోరాటతత్వం, ఎందరో త్యాగాల స్ఫూర్తితోనే మనమంతా తెలంగాణను సాధించు కున్నామని చెప్పారు. తెలంగాణ అమరుల మహోన్నత త్యాగాలను సమున్నతంగా గౌరవించుకునేందుకు, భవిష్యత్తు తరాలు, అమరుల త్యాగాల చరిత్రను నిత్యం స్మరించుకునేలా హైదరాబాద్ నడి గడ్డపై దశాబ్ది ఉత్సవాల చారిత్రక సందర్భంగా "తెలంగాణ అమర జ్యోతి"ని నాడు కేసీఆర్ ప్రజ్వలనం చేశారని... అందులో తాను పాల్గొని స్ఫూర్తి పొందినట్టు నామ నెమరు వేసుకున్నారు. అంతే కాకుండా ఆ మహనీయుడు జీవిత చరిత్రను విద్యార్థులకు తెలుసుకొని వారి ఆశలు, ఆశయాలకు కృషి చేసేలా నాటి ప్రభుత్వం పాఠ్యాంశం పెట్టిందని ఈ సందర్భంగా నామ పేర్కొన్నారు. సమాజంలో ఉన్న బలహీనవర్గాల తరపున పోరాడటమే ఆయనకి ఇచ్చే నిజమైన నివాళి అని నామ అభిప్రాయపడ్డారు.

# సత్తుపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక

### అధ్యక్షుడిగా బి.వి.రామారావు ...ప్రధాన కార్యదర్శిగా త్రిమూర్తులు.

**సత్తుపల్లి జులై 4 ప్రజా జ్యోతి ఆర్సి :** సత్తుపల్లి ప్రెస్ క్లబ్2024 టి యు డబ్ల్యు జె (ఐ జె యు) అనుబంధం ఆధ్వర్యంలో గురువారం అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా బి.వి. రామారావు(టీవీ 9) ప్రధాన కార్యదర్శి గా సి.హెచ్ త్రిమూర్తులు (వార్త) గౌరవ అధ్యక్షులుగా ఎస్ కె ఖాదర్ బాబా (ఆంధ్రప్రభ) ఉపాధ్యక్షులు గా బత్ర శ్రీనివాసరావు(బెస్ట్ న్యూస్) క్రాంతి (6టివి) ఐ.శ్రీనివాసరావు ,సహాయ కార్యదర్శి గా తడికమల్ల అప్పారావు,ప్రచార కార్యదర్శి గా కోటా అశోక్,సహాయ ప్రచార కార్యదర్శి గా, కోశాధికారి కందుల గురవయ్య (10టీవీ) ఉప కోశాధికారి ఎస్ కె పాషా,సతీష్ (జెమిని న్యూస్) ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి బి.రామకృష్ణ, సిహెచ్ గంగాధర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రాంబాబు, పురేటి శ్రీనివాసరావు, జంగం కిరణ్, నిమ్మగడ్డ శ్రీకాంత్,ముడిగొండ్ల కిరణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ క్లబ్ అధ్యక్షుడు బివి రామారావు మాట్లాడుతూ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో ఈ కమిటీని ఏర్పాటు చేశామని, ఎల్లవేళలా ప్రెస్ మిత్రులకు అందుబాటులో ఉండి వారికి సహాయకారిగా వుంటాను అన్నారు. నూతనంగా ఏర్పడిన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ నూతన కమిటీకి స్వీట్లు పంపిణీ చేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధిగా వుండి ఇంకా మంచి సౌకర్యాలు అందించాలని అభినందనలు తెలిపారు.



## ఐఐఐటీ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే.



**సత్తుపల్లి జులై 4 ప్రజా జ్యోతి ఆర్‌సి:** కల్లూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వారి కుమార్తె షేక్ షాదీమా ఇప్సాత్, అదే గ్రామానికి చెందిన ఎండి అజీమ్ పాషా వారి కుమార్తె సుమయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి బాసర ఐఐఐటి సీటు సంపాదించడంతో, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ గురువారం క్యాంప్ కార్యాలయంలో విద్యార్థులను శాలువాలు పూలమాలతో అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంకా ముందు, ముందు కూడా ఎన్నో విజయాలు సాధించి ఉన్నతి స్థితికి చేరుకొని, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, సమాజానికి కూడా ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గురుకుల బాలికల పాఠశాలలో వైద్య శిబిరం



**కల్లూరు జూలై 04(ప్రజా జ్యోతి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ ఆధ్వర్యంలో కల్లూరు ఎన్ఎస్పి లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో గురువారం వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. వైద్యురాలు డాక్టర్ శ్రీజన్య విద్యార్థినులను పరీక్షించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేసారు. వైద్యులు డాక్టర్. శ్రీజన్య మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని, దోమలు పుట్ట కుండా కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని పిల్లల ఆరోగ్య పరిరక్షణకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీలత, పి. హెచ్. సి. సూపర్వైజర్ రామారావు, స్టాఫ్ నర్స్ వెన్నెల, ఆరోగ్య కార్యకర్తలు భారతి, నాగమ్మ, ఆశాలు సునీత,నిర్మల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ నెహ్రూ నాయక్ అరెస్ట్

**తిరుమలాయపాలెం, జూలై 4, ప్రజా జ్యోతి :** నిరుద్యోగ సమస్యలు పరిష్కరించి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ సాధనకై టి ఎస్ పి ఎస్ సి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ పిలుపు ఇచ్చిన సేవాలాల్ సేన వ్యవస్థాపకులు భూక్య సంజయ్ నాయక్ పిలుపుమేరకు జులై 5 వ తేదీన అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి గుగులోత్ నెహ్రూ నాయక్ ను ముందస్తుగా తిరుమలాయపాలెం ఎస్సై బైరెడ్డి గిరిధర్ రెడ్డి అరెస్ట్ చేశారు.




# విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

**సత్తుపల్లి జులై 4 ప్రజా జ్యోతి ఆర్. సి:** నీట్ విద్యార్థుల సమస్యలపై ఇప్పటికీ 25 రోజులు గడుస్తున్న నీట్ విద్యార్థుల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, అనేకసార్లు విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో జిల్లాలో, రాష్ట్రంలో, దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టిన పట్టించుకోకపోవడంతో గురువారం పిడిఎస్‌యు, పి వైఎల్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలల బందుకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాలికల కళాశాల నుండి బస్టాండ్ రింగ్ వరకు రీ నీట్, డౌన్ డౌన్ బిజెపి అంటూ విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో వివిధ బిజెపి పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీ జరిగిందని దేశవ్యాప్తంగా విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, మేధావులు ప్రజాస్వామ్యవాదులు ఉద్యమిస్తున్నారన్నారు. ఈ పేపర్ లీకేజీ స్కామ్ ద్వారా 24 లక్షల మంది విద్యార్థులు ఆందోళన గురవుతున్నారని, దీనిలో లక్షలాదిమంది తెలుగు విద్యార్థులు కూడా ఉన్నారని తెలుగు రాష్ట్రాల నుండి గవర్నర్ మరియు కేంద్ర మంత్రులుగా ఎంపీలు కూడా ఇంతవరకు




కనీసం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని బిజెపి ప్రభుత్వం నాశనం చేస్తుందని, రాజ్యాంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందానన్నారు. నీట్ విద్యార్థులకు న్యాయం జరగకపోతే పార్లమెంట్ ముట్టడించడానికి వెనకాడమని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో నీటికి వ్యతిరేకంగా తీర్మానం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు నవీన్, దుంప కామేష్,యాదగిరి, భారత్,సాయి,సాయి శేషు,కొర్ర తిరుమల నాయక్,తరుణ్,ధనుష్,స్వామి విద్యార్థులు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

- మాలలంతా ఐక్యంగా ఉద్యమించాలి
- మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుంతేటి వీరభద్రం



**తిరుమలాయపాలెం, జూలై 4, ప్రజా జ్యోతి :** షెడ్యూల్ కులాల మధ్య చిచ్చుపెట్టే ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలంతా ఐక్యంగా ఉద్యమించాలని మాల మానాడు రాష్ట్ర నాయకులు గుంటేటి వీరభద్రం పిలుపునిచ్చారు గురువారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జరిగిన మాల మహానాడు మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశం లో ఉన్న అత్యున్నత స్థాయి సుప్రీంకోర్టు గతంలో ఎస్సీ వర్గీకరణ సరైంది కాదని తీర్పు ఇచ్చినప్పటికీ ఎస్సీలను వర్గీకరించాలని మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం సమాజాన్ని తప్పుదోవ పట్టించడమేనని ఆయన అన్నారు షెడ్యూల్ కులాలు ఐక్యంగా ఉద్యమించి రిజర్వేషన్లు పెంపుదలకై ఉద్యమించాలని దళిత బహుజనులపై జరుగుతున్నటువంటి దాడులను తిప్పి కొట్టాలని అశ్వరావుపేట ఎస్సై రాముల శ్రీనివాస్ ను మానసికంగా వేధింపుల గురిచేసి న సీఐ జితేందర్ రెడ్డి నలుగురు కానిస్టేబుల్ లను తక్షణమే డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు ఎస్ఐ రాముల శ్రీనివాస్ కు ప్రభుత్వమే మెరుగైన వైద్యం చేయించాలని డిమాండ్ చేశారు మండల పరిధిలో ఉన్న సుబ్లేడ్ లో ఎస్సీ ఎస్టీ వసతి గృహాలను ఏర్పాటు చేయాలని పిండిప్రోలు డిగ్రీ కళాశాల మంజూరు చేసి ఏర్పాటు చేయాలని తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గురుకుల పాఠశాలకు స్థలం కేటాయించినప్పటికీ వెంటనే బిల్డింగ్ నిర్మాణం చేసి ఖమ్మంలో ఉన్న గురుకుల పాఠశాలను తిరుమలా యపాలెం మండల కేంద్రానికి మార్చాలని తీర్మానించారు లేనియెడల భవిష్యత్తులో ప్రజా సంఘాల సమీకరించి మాల మహా నాడు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని తీర్మానించారు ఈ సందర్భంగా మాల మహానాడు మండల హడా హాక్ కమిటీ కన్వీనర్‌గా పపుల ప్రసాద్, కో కన్వీనర్స్‌గా పప్పుల తిరపయ్య, గుంతేటి పిచ్చయ్య, బొల్లెద్దు మధు, పల్లి మధు, గుంతేటి ప్రభాకర్, మెట్టు రాజు, నూక తోటి సాల్మన్ తో పాటు 20 మందిని కోకన్వీనర్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాల వర్కింగ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కరాటే వేణు, గౌరవ సలహాదారులు మందడి ఇజ్రాయలు, పప్పుల విజయకుమార్, నీరుడు లాజర్, కొప్పుల అశోక్, పప్పుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ప్రవేట్ విద్యాసంస్థల బంద్ విజయవంతం

- నీట్ పేపర్ లీకేజీ పై సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- ఎన్టిఎ సంస్థను రద్దు చేయాలి
- నీట్ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి.ఎస్ఎఫ్ఐ డిమాండ్

**ముదిగొండ జూలై 04(ప్రజా జ్యోతి) :** నీట్ విద్యార్థుల సమస్యపై నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ,ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని ప్రైవేట్,ప్రభుత్వ, విద్యాసంస్థల బంద్ గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఇరుకు శ్రీను,చెరుకుపల్లి రాజు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీపై,సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని,ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్టీఏను రద్దు చేయడంతో పాటు,విద్యారంగంలో కాషాయీకరణ మతోన్మాద భావజాలాన్ని తొలగించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గోపి, శ్రీచరణ్, దాస్, నాగరాజు, చైతన్య, తిలక్, ప్రవీణ్ నాగరాజు, నాగచైతన్య, తిలక్, ప్రవీణ్, రాము తదితరులు పాల్గొన్నారు.



# భూమి సమస్యపై పురుగు మందు తాగిరైతు ఆత్మహత్యా యత్నం

## మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలింపు

**కారేపల్లి జులై 4 ప్రజా జ్యోతి:** తన స్వాధీనం లో ఉన్న భూమి పై తరచుగా ఇబ్బందులకు గురి గురిచేస్తూ మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులు పెడుతున్నారని మనోవేదనకు గురై గురువారం సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన రైతు పచ్చిపాల భద్రయ్య(57) పురుగుమందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. బాధితున్ని వైద్యం కోసం ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి క్షీణించడంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందిస్తున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మా కుటుంబ 60 సంవత్సరాలుగా భూమిపై హక్కు కలిగి ఉండి ప్రస్తుతం సేద్యం చేసుకుంటు డిజిటల్ పట్టాదారు పాస్ పుస్తకం కలిగివున్న భూమిపై మాజీ ఐటి కమిషనర్ గుగులోతు శంకర్ నాయక్ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. గురువారం ఉదయం శంకర్ నాయక్ మనుసులు ట్రాక్టర్ ద్వారా మా చేలో దున్నుతుండగా మాకు కాగితాలు ఉన్నాయని తెలిపిన శంకర్ నాయక్ మనుషులు లెక్క చేయలేదన్నారు దీంతో తమకు న్యాయం జరగటం లేదని భావించి భద్రయ్య పురుగు మందు తాగాడని కుటుంబ సభ్యులు తెలిపారు అయితే తన స్వాధీనంలో గల భూమి 548 బై 37 ఆ నాలుగులో ఒక ఎకరం 20 గుంటల భూమి మా తండ్రి వారసత్వంగా వచ్చిందన్నారు గత 50 సంవత్సరాలుగా భూమిని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. అయితే నా వాటా భూమి నేనే సాగు చేసుకుంటున్నానని ఎవరికి విక్రయించలేదన్నారు. గత సంవత్సరం ఖరీఫ్ సీజన్లో నా భూమిలో పత్తి సాగు చేశాను అన్నారు. అయితే తప్పుడు సమాచారంతో నా భూమిని తన



పలుకుబడితో శంకర్నాయక్ మమ్మల్ని బెదిరించి సాగు చేసిన పత్తి చేను దున్ని వేరొకరికి మిర్చి తోటకు కౌలుకి ఇచ్చారని తెలిపారు. ఈ భూమికి సంబంధించి మా దగ్గర ఉన్న సమాచారాన్ని కోర్టులో కేసు వేయడంతో మాకు ఇంజక్షన్ ఆర్డర్ లభించిందన్నారు. కాగా ఆర్డర్ ను అమలు చేయాలని అధికారులను కోరిన మాకు సహకరించలేదని ఆరోపించారు. తమకు గల హక్కుల కనుగుణంగా న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నారు.ఈ సమాచారం తెలుసుకున్న సింగరేణి సిఐ బి. తిరుపతిరెడ్డి తక్షణమే స్పందించి హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఇల్లందుకు వెళ్లి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స తీసుకుంటున్న బాధితుడి ఆరోగ్యం పై ఆరా తీశారు. ఈ సంఘటనపై విచారణ చేస్తున్నట్లు సిఐ పేర్కొన్నారు

# దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి

- వీర తెలంగాణ అగ్గి రవ్వ దొడ్డి కొమరయ్య...
- అమరజీవికి ఘనంగా నివాళి
- గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు: గాయం తిరుపతిరావు

**పెనుబల్లి, జులై 4 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల పరిధిలోని రామచంద్రరావు బంజర గ్రామంలో గురువారం అమరజీవి దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి కార్యక్రమం రొంటి రాంబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మామిళ్ళ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావులు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ముందుగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నవాబు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, విస్నూరు దేశముఖ్ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిగిన వీరోచిత పోరాటంలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సంఘం నాయకులకు పిలుపునిచ్చారు. నేటి ప్రభుత్వాలు వివిధ రకాల పన్నుల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్నాయని, దీనికి వ్యతిరేకంగా కొమరయ్య స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్యను స్మరించుకోవడమంటే నాటి ఆంధ్ర మహాసభ ఏర్పాటు, దానికి నాయకత్వం వహించిన కమ్యూనిస్టులు, 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ, వేల గ్రామాలు వెట్టి, దోపిడీ నుండి విముక్తి, 4వేల మంది అమరుల ప్రాణ త్యాగాలు స్మరించుకోవడమే అని పేర్కొన్నారు. ప్రపంచ చరిత్రలో లిఖించదగిన పోరాటంగా, దేశంలో



జరిగిన అనేక పోరాటాలకు స్ఫూర్తినిచ్చిన, దేశంలో భూ సంస్కరణల (భూ పంపిణీ) చట్టం ఏర్పాటుకు, భూ సీలింగ్ చట్టం ఏర్పాటుకు పునాదిగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిలిచిందన్నారు. నేటి బిజెపి ప్రభుత్వం నాటి పోరాటంలో అగ్రభాగాన నిలిచిన కమ్యూనిస్టులపైన దాడులు చేశారు అన్నారు. ఇటువంటి మహత్తర పోరాటంలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని, ఆయన స్ఫూర్తితో భవిష్యత్తులో వివిధ కార్మిక, వ్యవసాయ చట్టాల మార్పుల ద్వారా కేంద్రం తెరలేపుతున్న దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు భారత నాగేశ్వరరావు, చిన్నం శివ, బన్నీ చెన్నారావు, కంచు మురళి, ఎలగా నరసింహ, బన్నెరాము, బొమ్మ కంటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

**పెనుబల్లి, జులై 04 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల బందు ను గురువారం ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెనుబల్లి మండల కార్యదర్శి భూక్యా ప్రసాద్ విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా భూక్యా ప్రసాద్ మాట్లాడుతూ నీట్ ప్రశ్నపత్రాన్ని లీక్ చేసిన వారిపై సిబిఐ దర్యాప్తు జరిపించాలని అలాగే యన్.టీ.ఏ ను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫై రాష్ట్ర కమిటీ సభ్యులు సత్తెనపల్లి నరేష్, పెనుబల్లి మండల కార్యదర్శి భూక్యా ప్రసాద్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, డివైఎఫ్ఐ నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.






## రైతు ఆత్మహత్యాయత్నంపై ఏసీపీ విచారణ

**కారేపల్లి జులై 4 ప్రజా జ్యోతి** సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ ఆలియా తండాకు చెందిన పచ్చిపాల భద్రయ్య అనే రైతు తన భూమిని మాజీ ఆర్. టి. ఐ కమిషనర్ సేద్యం చేయకుండా ఇబ్బందులు పెడుతున్నాడని గురువారం భూమి వద్ద పురుగుల మందు సేవించి, ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ సంఘటనపై ఖమ్మం రూరల్ ఏసిపి బి. తిరుపతి రెడ్డి కారేపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించి ,విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఏసిపి ఈ కేసు విషయమై గతంలో ఏం జరిగింది?, అసలు విషయాలు ఏమిటి? అనే వివరాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ బి. తిరుపతిరెడ్డి, కామేపల్లి ఎస్ఐ ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల త్యాగం మరువలేనిది

- సీతారామ ప్రాజెక్ట్ లింక్ కెనాల్ కాలవను సందర్శించిన తల్లాడ మండల నాయకులు, రైతులు



**ఏన్కూర్,ప్రజాజ్యోతి గురువారం జులై 4 :** గురువారం, ఉమ్మడి ఖమ్మంజిల్లాకు ప్రాణవాయువైన సీతారామ ప్రాజెక్ట్ లింక్ కెనాల్ కాలవను తల్లాడ మండల నాయకులు, రైతులు సందర్శించారు. ఏన్కూర్ తో పాటు రేపల్లెవాడ, హిమాంనగర్ గ్రామంలో సీతారాం ప్రాజెక్ట్ లింకు కాలువ పనులను స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ లింకు కెనాల్ కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగం మరువలేనిదని, వారి రుణం తీర్చుకోలేనిదని కొనియాడారు. కెనాల్ కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని తెలిపారు. కాలువ అయిన వెంటనే దీని కోసం కృషిచేసిన రైతులకు, నాయకులకు ఘనంగా సత్కరించాలని తెలిపారు. ఈ కాలువ పూర్తయితే సీతారామ ప్రాజెక్టు పరిధిలోని సుమారు రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఆగస్టు లోపు పనులు పూర్తయి, సాగునీరు అందుబాటులోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు కోసం కృషిచేసిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు, దుందేటి వీరారెడ్డి, అనుమోలు బుద్ధిసాగర్, వేమీ రెడ్డి కృష్ణారెడ్డి, ఏన్కూరు మండల రైతు బంధు కన్వీనర్ మేడ ధర్మారావు, కొమ్మినేని ప్రభాకర్, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, మారెళ్ళ మల్లికార్జునరావు, తాళ్ల జోసెఫ్, వేమి శెట్టి నాగన్న, రామ అప్పారావు, పగడాల లచ్చిరెడ్డి, మూకర ప్రసాదు, రావుల గోపి గౌడ్, బిరెడ్డి ముత్తారెడ్డి, గొడ్ల ప్రసాద్, బొంతు వేణు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.






# ఉపాధ్యాయ పక్షపాతి రేవంత్ రెడ్డి

**ఖమ్మం జూలై 4 ప్రజా జ్యోతి :** నగరంలో ఇల్లందు క్రాస్ రోడ్ ఎన్టీఆర్ కూడలి ప్రాంతంలో పిఆర్టియు తెలంగాణ ఖమ్మం జిల్లా శాఖ నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పుష్పాభిషేకం చేశారు. గత దశబ్ద కాలంగా చకోర పక్షుల్లా ఎదురు చూస్తున్న భాష పండితుల, పిఈటిల, ఉపాధ్యాయుల అప్ గ్రేడిషన్ చేసి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15000 వేల పై చిలుకు పదోన్నతులు, వేలమంది ఎస్ జిటి లకు బదిలీలు జరిపిన ఉపాద్యాయ పక్షపాతి గౌరవ సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఈ సంధర్భంగా పలువురు పండితులు, పిఈటిలు హర్ష వర్దన్ రెడ్డి కృషి మరువలేనిది అని పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమము లో జిల్లా అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు మట్టా శ్రీనివాసరావు, కొమ్మినేని అనిల్ కుమార్, భద్రాద్రి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్ రెడ్డి, జావేద్, రాష్ట్ర బాధ్యులు చావా శ్రీదేవి, మూత్తినేని సురేష్, ఉపాద్యాయులు సామినేని వెంకట రావు, తురిగంటి దశరథ, జైపాల్, శ్రీదర్, రామగిరి రవి, శ్రీనివాసా చారి, కుద్ధస్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ ఉత్తేజకర వాతావరణంలో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి

దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా మార్గ నిర్దేశం చేసిందని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు జేవి చలపతిరావు, ప్రధాన కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు, చిట్టిపాటి వెంకటేశ్వర్లు అన్నారు. సభ ప్రారంభానికి ముందు వందలాదిమంది న్యూడెమోక్రసీ కార్యకర్తలు పాత జిల్లా కలెక్టరేట్ నుండి భక్తురామదాసు కళాక్షేత్రం వరకు దొడ్డి కొమరయ్య అమరహే వ్యవసాయక విప్లవం వర్ధిల్లాలి, దున్నేవానికి భూమి కావాలి గోదావరి గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాలు వర్ధిల్లాలి, అమరవీరుల ఆశయాన్ని సాధిస్తామంటూ నినాదాలతో ఖమ్మం పురవీధులో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అరుణోదయ కళాకారుల కళారూపాలు అలరించాయి. దేశంలో కొనసాగుతున్న అర్ధ ఫ్యూడల్ ఉత్పత్తి సంబంధాల మౌలిక మార్పులు ఏమి రాలేదని వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు అర్ధ ఫ్యూడల్ ఉత్పత్తి సంబంధాలకు లోబడే ఉన్నాయని వస్తున్న మార్పులు ఆ సంబంధాలను ప్రభావితం చేసి మార్చే స్థితిలో కానీ, స్థాయిలో కానీ లేవని వివరంగా పేర్కొన్నారు. నేటికీ 65 నుండి 70 శాతం నిరుపేద ప్రజల చేతుల్లో సెంటు భూమి కూడా లేదని భూమి అంత కొద్ది మంది చేతుల్లోనే కేంద్రీకృతం అవుతుందని అయితే అది వివిధ రూపాల్లో కొనసాగుతుందని తెలిపారు. భారతదేశంలో సాగు కొనుకూలమైన భూమి సుమారు 42 కోట్లకు పైగా ఉన్నప్పటికీ ఇంకా వివిధ రకాల కోట్లాది ఎకరాల మిగులు భూములు ఉన్నాయన్నారు. కోట్లాదిగా ఉన్న వివిధ సామాజిక వర్గాలకు అంటే ప్రధానంగా మెజారిటీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల చేతిలో సెంటు భూమి కూడా లేదని వివరించారు. దేశంలో ఉత్పత్తి శక్తులైన రైతాంగం కార్మిక వర్గంపై దేశ దళారి పాలకవర్గం దాడిని ముమ్మరం చేసిందని, వారి హక్కులను హననం చేసే విధానంలో భాగంగా మూడు సాగు నల్ల చట్టాలను లేబర్ కోడ్స్ ను ముందుకు తెచ్చిందని అన్నారు. ఈ సభలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు వి కోటేశ్వరరావు, కే గోవర్ధన్, పి ఓ డబ్ల్యు జాతీయ నాయకులు వి సంధ్య, రాజేంద్రప్రసాద్, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. కొన్ని తీర్మానాలను సభ ఆమోదించింది. దొడ్డి కొమరయ్య వర్ధంతి సభ సందర్భంగా నిర్వహించిన ర్యాలీకి కోలా లక్ష్మీనారాయణ, బజ్జూరి వెంకటరామిరెడ్డి, ఎస్కే కాసిం, వై ప్రకాష్, రమేష్ ,ఐ వెంకన్న, వివి రావు, జై సీతారామయ్య, జడ సత్యనారాయణ, మురళి, ఎం గిరి, సురేష్, యాకూబ్, తదితరులు నాయకత్వం వహించారు.

# సీతారామప్రాజెక్ట్ లింక్ కెనాల్ కాలవను సందర్శించిన తల్లాడ మండల నాయకులు, రైతులు..

**కాంగ్రెస్ జిల్లా నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు, దుండేటి వీరారెడ్డి..**





**తల్లాడ, జులై 4 (ప్రజా జ్యోతి న్యూస్):** లిఉమ్మడి ఖమ్మంజిల్లాకు ప్రాణవాయువైన సీతారామ ప్రాజెక్ట్ లింక్ కెనాల్ కాలవను తల్లాడ మండల నాయకులు, రైతులు గురువారం సందర్శించారు. ఏన్కూర్ తో పాటు రేపల్లెవాడ, హిమాంనగర్ గ్రామంలో సీతారాం ప్రాజెక్ట్ లింకు కాలువ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు తల్లాడ మండల నాయకులు, రైతులతో కలిసి కాలవను పరిశీలించారు. ఈ కాలువ పూర్తయితే సీతారామ ప్రాజెక్టు పరిధిలోని 1,20లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఆగస్టు లోపు పూర్తి అవుతుందని నమ్మకం ఉండటంతో రైతులందరూ ఈ కాలవపై పంటలను సాగు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా కాలవను పరిశీలించిన నాయకులు, రైతులు సీతారామ ప్రాజెక్టు నీరు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు, దుండేటి వీరారెడ్డి, అనుమోలు బుద్ధిసాగర్, వేమీ రెడ్డి కృష్ణారెడ్డి, కొమ్మినేని ప్రభాకర్, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, మారెళ్ళ మల్లికార్జునరావు, తాళ్ల జోసెఫ్, వేమి శెట్టి నాగన్న, రామ అప్పారావు, పగడాల లచ్చిరెడ్డి, మూకర ప్రసాదు, రావుల గోపి గౌడ్, బిరెడ్డి ముత్తారెడ్డి, గొడ్ల ప్రసాద్, బొంతు వేణు, తదితరులు ఉన్నారు.

# అనాదలు కాదు.. అండగా ఉన్నాం

- తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు లక్ష రూపాయల సాయం
- మానవత్వం చాటుకున్న "జాంబవవారసులం" గ్రూపు సభ్యులు
- ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు ద్వారా చిన్నారులకు అందజేత



**ఖమ్మం జుల్కె 4 ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా, బోనకల్ మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన నల్లమల కృష్ణంరాజు, స్వర్ణకుమారి దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు అందరూ ఇటీవల కోదాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించటంతో వారి ఇద్దరు కుమారులు కౌశిక్ (7), కార్తీక్ (4)లు అనాథలుగా మిగిలిపోయారు, దీంతో జాంబవవారసులం గ్రూపు సభ్యులు అందరూ సహకరించి సేకరించిన 1,00,000/- లక్ష రూపాయలను గురువారం ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇసంపల్లి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా చిన్నారులకు అందజేయడం జరిగింది. కని పెంచిన కన్న తల్లిదండ్రులకే అన్నం పెట్టలేక వదిలేస్తున్న ఈరోజుల్లో రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు మంచి మనసుతో లక్ష రూపాయలు ఆర్థికసాయం చేసి మానవత్వం చాటుకున్న "జాంబవవారసులం" గ్రూపు సభ్యులకు గోవిందా పురం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల అమ్మమ్మ, తాతయ్యలతో పాటు 'జాంబవవారసులం' గ్రూపు సభ్యులు పేరెల్లి శ్రీను, మరికంటి కన్నారావు, పెనుగూరి కోటేశ్వరరావు, ఆరెంపుల అంబేద్కర్, సరిగంజి నాగేశ్వరరావు, నారపోగు సుదర్శన్, దేవరకొండ అంబేద్కర్, యడెల్లి వెంకట్, నరేష్, కిషోర్, రాములు, కర్ణాకర్, సైదులు, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా నివాళి



**ఖమ్మం ప్రతినిధి జూలై 4 ప్రజా జ్యోతి :** తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట యోధుడు, భూమి కోసం, భుక్తి కోసం, జాతి విముక్తి కోసం ప్రాణాలు ఒడ్డిన తెలంగాణ ముద్దుబిడ్డ దొడ్డి కొమరయ్య అని ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య అన్నారు. దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఖమ్మం ట్యాంకు బండ్ వద్ద గల దొడ్డి కొమరయ్య విగ్రహానికి అధికారులు, బిసి సంఘాల నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగంగా కొందరి చేతిలో కేంద్రీకృతమైన వేలాది ఎకరాల భూమిని వారి కబంధ హస్తాల నుంచి విముక్తి చేసి పేదలకు పంచిన తెలంగాణ సాయుధ పోరాట అమరుడిగా దొడ్డి కొమురయ్యను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ జ్యోతి, ఏబిసిడిఓ మందుల ఈదయ్య, జిల్లాలోని అన్ని బీసీ సంఘాల నాయకులు కురాకుల నాగభూషణం, పి. రామ్మూర్తి, బమ్మిడి శ్రీనివాస్, అమరగాని వెంకన్న, సిహెచ్. మల్లేశం, ఆర్. ఉపేందర్, ఎస్కె. షకీనా, బి. జోత్స్నా నాయక్, పగడాల నాగరాజు, కె. ప్రసన్న కృష్ణ, ఆర్. ఉపేందర్, జె. విజయరామకృష్ణ, ఎం. పాపారావు, పి. రమణ కుమార్, డి. శ్రీరాములు, పి. లక్ష్మణరావు, బి. చింతయ్య, బంధం నాగేశ్వరరావు, పి. మధు, బి. తిరుమల రావు, జి. వెంకట్రామయ్య, బి. పద్మాచారి, పెళ్లూరు విజయ్ కుమార్, వై. ధనలక్ష్మి, ఎన్. స్వరూప రాణి, జి. వెంకట్రాణి, కె. నాగయ్య, డి. జయ, సిహెచ్. నాగేశ్వరరావు, ఎస్కె. అబ్దుల్ రెహమాన్, ఎం. గంగయ్య, వి. నిరోష, బి. శివ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తి తో ప్రజా ఉద్యమాలు

**సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభ** **సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం జూల్కై 4 ప్రజా జ్యోతి :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సిపిఎం జిల్లా ఆఫీస్ సుందరయ్య భవన్‌లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ముందుగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నవాబు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, విస్నూరు దేశముఖ్‌ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిగిన వీరోచిత పోరాటంలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నేటి ప్రభుత్వాలు వివిధ రకాల పన్నుల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్నాయని, దీనికి వ్యతిరేకంగా కొమరయ్య స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్యను స్మరించుకొవడమంటే నాటి ఆంధ్ర మహాసభ ఏర్పాటు, దానికి నాయకత్వం వహించిన కమ్యూనిస్టులు, 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ, వేల గ్రామాలు వెట్టి, దోపిడీ నుండి విముక్తి, 4వేల మంది అమరుల ప్రాణ త్యాగాలు స్మరించుకొవడమే అని పేర్కొన్నారు. ప్రపంచ చరిత్రలో లిఖించదగిన పోరాటంగా, దేశంలో జరిగిన అనేక పోరాటాలకు స్ఫూర్తినిచ్చిన, దేశంలో భూ సంస్కరణల (భూ పంపిణీ) చట్టం ఏర్పాటుకు, భూ సీలింగ్ చట్టం ఏర్పాటుకు పునాదిగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిలిచిందన్నారు. నేటి బిజెపి ప్రభుత్వం నాటి పోరాటంలో అగ్రభాగాన నిలిచిన కమ్యూనిస్టులపైన దాడులు, జనసంఘ్, ఆర్.యస్.యస్ పేర్లతో భూస్వాములకు, జాగిర్ధార్లకు అనుకూలంగా వ్యవహరించిందని విమర్శించారు. ఇటువంటి మహత్తర పోరాటంలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని, ఆయన స్ఫూర్తితో భవిష్యత్తులో వివిధ కార్మిక, వ్యవసాయ చట్టాల మార్పుల ద్వారా కేంద్రం తెరలేపుతున్న దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు యం.సుబ్బారావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, ఆర్.ప్రకాష్, జిల్లా నాయకులు బొడపట్ల రవీందర్, యస్.కె.మీరా, బత్తిని ఉపేందర్, వై.శ్రీనివాసరావు, నెల్లూరి వీరబాబు అఫ్జల్, కళ్యాణ నాగేశ్వరావు, గణపతి, గద్దల రత్నమ్మ, రాంమూర్తి, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తున్న కొత్త చట్టాలు

**నూతన క్రిమినల్ చట్టాలను ఉపసంహరించుకోవాలి** **న్యాయవాదుల దీక్షకు మద్దతు తెలిపిన సిపిఐ**



**ఖమ్మం లీగల్ జులై 4 ప్రజా జ్యోతి :** వ్యక్తిగత స్వేచ్ఛను హరించేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన చట్టాలు ఉన్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఆరోపించారు. ప్రజల సమ్మతి లేకుండా పార్లమెంటులో చర్చ జరగకుండా అమల్లోకి తీసుకు వచ్చిన నూతన చట్టాలను తక్షణం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఖమ్మం బార్ అసోసియేషన్లో నూతన చట్టాలను రద్దు చేయాలని జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు గురువారం సిపిఐ తరుపున సంఘీభావాన్ని న్యాయవాదుల పోరాటానికి మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ నూతన చట్టాలను తీసుకు వచ్చే ముందు విస్తృతంగా చర్చ జరగాల్సి ఉందని ఇటువంటిది జరగలేదని పార్లమెంటులో సైతం చర్చ జరగకుండానే ప్రజా వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. ఈ చట్టాలు స్వేచ్ఛను హరించడంతో పాటు సామాన్యులకు శాపాలుగా మారనున్నాయని ఈ స్థాయిలో చట్టాలను సవరించే టప్పుడు నూతన చట్టాలను -అమలు చేసేటప్పుడు దేశ వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కలిగించేవిధంగా చర్యలు తీసుకో కపోవడం శోచనీయమన్నారు. ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోరాటం అభినందనీయమని భారత కమ్యూనిస్టు పార్టీ న్యాయవాదుల పోరాటానికి మద్దతుగా నిలుస్తుందని ప్రసాద్ తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, ఐఏఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి శేషగిరిరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐఏఎల్ అధ్యక్షులు కె. సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కొల్లికొండ శరత్బాబు, సీనియర్ న్యాయవాదులు పట్టాభి, అమర్చంద్, ఉమామహేశ్వరరావు, జివి లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

# మధిరలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బంద్ విజయవంతం




**మధిర జూలై 4 ప్రజా జ్యోతి :** నీట్ పేపర్ లీకేజ్ పై సుప్రీంకోర్టు జడ్జితో సమగ్ర విచారణ జరిపించి బాధ్యులు కఠినంగా శిక్షించాలని బాధ్యత వహిస్తూ ఎన్ టి ఏఁ)సంస్థను తక్షణమే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ హెచ్చరించారు. దేశవ్యాప్తంగా విద్యాసంస్థ బందు పిలుపులో భాగంగా గురువారం మధిర మండల, పట్టణ వ్యాప్తంగా విద్యాసంస్థల బందును ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ నీట్ యూజీ 2024 ఫలితాల్లో హర్యానాకు చెందిన ఒకే పరీక్షా కేంద్రంలో ఏడుగురు విద్యార్థులకు ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ రావడం,వారందరికీ 720/720 మార్కులు రావడంతో ఎన్నో అనుమానాలు వస్తున్నాయి అని విమర్శించారు. అదే సెంటర్లో ఎగ్జామ్ రాసిన జాన్వీ అనే విద్యార్థిని 179 ప్రశ్నలను అటెంప్ట్ చేయగా అందులో 163 కరెక్ట్ అయ్యాయి.ఆమెకు 636 మార్కులు రావాలి కానీ 720/720 ఎలా వచ్చాయంటూ ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి అని అన్నారు.ఎంతో మంది విద్యార్థులకు సాధ్యం కాని విధంగా 718,719 మార్కులు వచ్చాయి అని (o4, -1) విధానాన్ని నీట్ ఎగ్జామ్లో ఫాలోఅవుతారు.అలాచూసుకుంటే 718,719 మార్కులు ఎలా సాధ్యమని నెట్టింట ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి

# దేశ సంపదను బడా కంపెనీలకు తోచి పెట్టే విధంగా మోడీ

**పరిపాలన,రైతు సంఘం రాష్ట్ర నాయకులు షేక్ మీరా సాహెబ్**



**ఖమ్మం జూలై 4 ప్రజా జ్యోతి :** కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా దేశ ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేస్తూ బడ పెట్టుబడుదారి వ్యవస్థలకు దేశ సొమ్మును అప్పజెప్పే విధంగా చట్టాలను తయారు చేసినారు పేద ప్రజలు మధ్యతరగతి ప్రజలు వారి జీవనం దుర్భరంగా కావటానికి వారి యొక్క ఆర్థిక పరిస్థితి దెబ్బతినడానికి మోడీ విధానాలు కారణం అదేవిధంగా దేశ సంపదగా ఉన్న ఎల్ఐసి రైల్వే సంపదను అదాని మరియు అంబానీల కంపెనీలకు అనుకూలంగా ఈ ప్రభుత్వం పరిపాలిస్తుంది దీనివల్ల దేశం యొక్క అభివృద్ధి కంటే వారి యొక్క అభివృద్ధి మిన్నంగా వీరి పరిపాలన కొనసాగుతుందని విమర్శించినారు ఈ కాలంలో ప్రజలు ప్రజాస్వామ్యవాదులు చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మంలో సుందరయ్య భవనంలో జరుగు రాజకీయ శిక్షణ తరగతుల్లో బోడబట్ల రవీందర్ టీచర్ పాల్గొని కార్యకర్తలకు మతం దాని యొక్క స్వభావం అది మతోన్మాదంగా మారి ఈ దేశాన్ని కబళించే విధంగా మోడీ పాలన జరుగుతుందని దానిని వ్యతిరేకంగా కార్యకర్తలు ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు ఈ క్లాసులో సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ మండల కార్యదర్శి బత్తిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# కీ.శే వంగవీటి మోహన్ రంగా 77వ జయంతి వేడుకలు

**ఖమ్మం జూలై 4 ప్రజా జ్యోతి:** ఖమ్మం పట్టణంలోని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహంలో ఖమ్మం జిల్లా మున్నూరుకాపు యువత అధ్యక్షులు డా. పారా ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో వంగవీటి రంగా అభిమానులు, కాపు యువత అధిక సంఖ్యలో పాల్గొని వంగవీటి రంగా 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి వంగవీటి రంగా చేసిన ఎన్నో మంచి పనులను గుర్తు చేసుకున్నారు. వారి జయంతి సందర్భంగా మున్నూరుకాపు యువత జిల్లా అధ్యక్షులు డా. పారా ఉదయ్ మాట్లాడుతూ.... వంగవీటి రంగా 77వ జయంతి శుభాకాంక్షలు తెలియజేసి. వంగవీటి రంగా లాంటి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మా మున్నూరుకాపు కులంలో మేము ఉన్నందుకు గర్వంగా ఉన్నది అన్నారు. వంగవీటి రంగా లాగే మేము కూడా అయిన లో ఎదో కొంచెం మాకు తోచింత పేదలకు సహాయం సేవ కార్యక్రమాలు చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ రాపర్తి శరత్, గౌరిశెట్టి వినోద్, ఆర్కె, సుంకర చిరంజీవి, తోట రమేష్ , కొట్టే రాజేష్, రావూరి సురేష్, షిర్డీ సాయి, పోతగాని రమన కుమార్, క్రాంతి, అశ్విన్, పారా ఉదయ్ కిరణ్, ప్రసాద్ కళ్యాణ్ కాపు యువత మరియు అభిమానులు పాల్గొన్నారు.

